# నేడు వేములవాడకు ప్రగతి ప్రదాత కేసీఆర్

**బీఆర్ఎస్ అభ్యర్థి 'చల్మెడ'కు మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభ**

- కోర్టు సమీపంలోని మైదానంలో వేదిక
- హాజరుకానున్న ముఖ్యమంత్రి
- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- ఇప్పటి వరకు పదకొండు సభలు సక్సెస్
- ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేసిన గులాబీ బాస్
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్



వేములవాడ పట్టణంలో సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న బోయినపల్లి వినోద్‌కుమార్, తదితరులు


రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ : ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు అన్ని విధాలా కలిసొచ్చిన పూర్వ కరీంనగర్ గడ్డ నుంచే ఈ సారి కూడా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 2014, 2018 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ వేదికగానే ప్రారంభించి, విజయం అందుకొని అధికారం చేపట్టిన ఆయన, మరోసారి ఇక్కడి నుంచే రంగంలోకి దిగారు. గత నెల 15న హుస్నాబాద్ వేదికగా ప్రజా ఆశీర్వాద సభలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో పద మూడు నియోజకవర్గాలకు గాను పదకొండు సభలు పూర్తి చేశారు. గత నెల 15న హుస్నాబా =ద్, 17న సిరిసిల్ల, ఈ నెల 2న ధర్మపురి, 3న కోరుట్ల, 7న మంథని, పెద్దపల్లి, 17న ఒకే రోజు కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో నిర్వహించిన సభల్లో పాల్గొన్నారు. తిరిగి ఈ నెల 20న మానకొండూర్, 24న రామగుండం సభలకు హాజరై దిశానిర్దేశం చేశారు. ఇప్పటి వరకు అన్ని చోట్లా సభలు గ్రాండ్ సక్సెస్ కాగా, ఆదివారం జగిత్యాల, వేములవాడలో నిర్వహించే సభలకు హాజరుకాబోతున్నారు. ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేయనున్నారు.

### వేములవాడలో 'చల్మెడ'కు మద్దతుగా..

బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఆదివారం వేములవాడ కోర్టు సమీపంలోని మైదానంలో ప్రజా ఆశ్వీరాద సభకు నిర్వహిస్తున్నారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులంతా సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకులు లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్‌రెడ్డి, తీగల రవీందర్‌గౌడ్ అన్ని మండలాల కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. 50వేలకుపైగా జనాన్ని తరలించే లక్ష్యంతో కార్యకర్తలకు జనసమీకరణపై దిశానిర్దేశం చేశారు. ఇటు సీఎం సభను విజయవంతం చేసేందుకు పార్టీ గ్రామ స్థాయి నుంచి మొదలుకొని, పట్టణ స్థాయి, ముఖ్య కార్యకర్తలు, బూత్‌కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులంతా కలిసి కట్టుగా రెట్టింపు ఉత్సాహంతో కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలిరావాలని పిలుపునిస్తున్నారు. సభను విజయవంతం చేయాలన్నారు.

### భారీ ఏర్పాట్లు

వేములవాడ కోర్టు సమీపంలోని మైదానంలో సభకు సర్వం సిద్ధం చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. 50వేలకు మంది వచ్చే అవకాశముండగా, అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. సభా వేదికకు అరకిలోమీటర్ దూరంలో జగిత్యాల రహదారి వైపు ఉన్న మైదానంలో హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. సభాస్థలికి వివిధ ప్రాంతాల నుంచే ప్రజల కోసం నాలుగు దారులు, వీవీఐపీల కోసం మరొక దారి కేటాయించారు. హెలిప్యాడ్‌కు అరకిలోమీటరు దూరంలోని మైదానంలో పార్కింగ్ కేటాయించారు. కథలాపూర్, చందుర్తి, రుద్రంగి మండలాల నుంచి వచ్చే వాహనాలకు చెక్కపల్లి వద్ద బీసీ హాస్టల్.. కోనరావుపేట, మేడిపల్లి, వేములవాడ అర్బన్ మండలాల నుంచి వచ్చే వాహనాలకు సాయిరక్ష దాబా.. రుద్రవరం, నాంపల్లి, చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీల నుంచి వచ్చే వాహనాలకు చెరువు కట్ట కింద మైదానంలో పార్కింగ్ స్థలాలు కేటాయించారు. శనివారం రాత్రి సభా వేదిక వద్ద ఏర్పాట్లను పార్టీ సీనియర్ నాయకుడు మనోహర్‌రెడ్డి, కౌనిలర్లు నాయకులతో కలిసి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పరిశీలించి, సూచనలు చేశారు.




నమస్తే తెలంగాణ
CLASSIFIED

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

REAL ESTATE

★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316684

**గమనిక**


క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ ఆగమైతది

- బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్
- మానకొండూర్ మండలంలో విస్తృత ప్రచారం

మానకొండూర్ రూరల్, నవంబర్ 25: కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ ఆగమైతదని, అలాగే రాష్ట్రం అంధకారమై ప్రతి ఒక్కరూ టార్చిలైట్ కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్‌ను తిరిగి గెలిపించుకుంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని పేర్కొన్నారు. శనివారం మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్, ఈదుల గట్టెపల్లి, గంగిపల్లి, కొండపల్కల గ్రామాల్లో మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఊటూర్‌లో జరిగిన ప్రచారంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న తెలంగాణను కాంగ్రెస్ చేతిలో పెడితే కుక్కలు చింపిన విస్తరైతదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఊర్లలో దుష్ప్రచారం చేస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో రసమయి బాలకిషన్‌ను గెలిపిస్తేనే, అక్కడ కేసీఆర్ సీఎం అవుతాడని పేర్కొన్నారు. జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే రసమయి బాలకిషన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కాగా, ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే, జీవీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జీవీఆర్‌తో పాటు వినోద్‌కుమార్‌కు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పార్టీ గ్రామాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ఈదులగట్టెపల్లిలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రసమయి, జీవీఆర్

# పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- డీఈవో పమేలాసత్పతి

కలెక్టరేట్, నవంబర్ 25: ఈనెల 30న జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో జరుగనున్న సాధారణ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పా ట్లు చేపట్టినట్లు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. ప్రతి సెక్టోరల్ అధికారి పది నుంచి పదిహేను పోలింగ్ కేంద్రాలు పరిశీలించాల్సి ఉంటుందని వెల్లడించారు. వీరికి అందుబాటులో బీఎల్‌వోలు, ఎంపీడీవోలు ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాలనుసరించి ప్రతీ పోలింగ్ కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈవీఎం సమస్యలు వస్తే సత్వరమే సరి చేయాలని, పరిష్కారం లభించని పక్షంలో ఈవీఎంను మార్చాలని ఆదేశించారు. ప్రతి సెక్టోరల్ అధికారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను కనీసం మూడు సార్లైనా సందర్శించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా కింది స్థాయి సిబ్బందిని పురమాయించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లైతే వాటిని వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను జాగ్రత్తగా పోలీసు భద్రతతో ఆయా నియోజకవర్గాల రిసిప్షన్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, కలెక్టరేట్ సూపరెంటెండెంట్ మాధవి, మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో పమేలా సత్పతి